నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

శనివారం 9 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 9, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 8
PAGES





# హలో ఫోన్..




- విపరీతంగా పెరిగిన మొబైల్ వాడకం
- సోషల్ మీడియాలోనే సమయమంతా..
- సగటున రోజుకు 148 నిమిషాలు అందులోనే..
- మన జీవితకాలంలో పదేండ్లతో సమానం
- పెరుగుతున్న నేరప్రవృత్తి.. దెబ్బ తింటున్న మానవ సంబంధాలు
- చిన్నారులకూ అలవాటు చేస్తున్న పెద్దలు
- అతి.. అనర్థమే అంటున్న వైద్యనిపుణులు

**నోమోఫోబియా..** అంటే 'నో మొబైల్ ఫోబియా'. చేతిలో స్మార్ట్‌ఫోన్ లేకపోతే ఎట్లా..? ఫోన్ వాడలేని పరిస్థితి వస్తే ఎలా? అనే భావన అది. ఒక రకంగా మానసిక రుగ్మతే. ప్రపంచవ్యాప్తంగా మొబైల్ ఫోన్లను వాడుతున్న ప్రతి ఇద్దరిలో ఒకరు నోమోఫోబియాతో బాధపడుతుండడం విస్మయపరిచే వాస్తవం. అవసరం అనేదాన్ని దాటుకుని స్మార్ట్‌ఫోన్ ఇప్పుడొక వ్యసనంగా మారిపోయింది. అరచేతిలో చరవాణి ఉంటే ఏదైనా చేసేయొచ్చులే అనుకుని.. ఏదీ చేయలేని, ఏమీ ఆలోచించలేని స్థితిలోకి వెళ్లిపోతున్నాం. మానసిక ఒత్తిడి, ఆందోళన పెరుగడం, స్మార్ట్‌ఫోన్ సందేశాల కోసం ఆరాటపడడం, ఆలోచనాశక్తి సన్నగిల్లి, కండ్లపై ఒత్తిడి పెంచడం సెల్‌ఫోన్ వ్యసనానికి సూచనలంటున్నారు నిపుణులు. ఒక్కో వ్యక్తి రోజులో సగటున 148 నిమిషాలపాటు ఫోన్‌ను వాడుతున్నట్లు తాజా అధ్యయనంలో తేలింది. ఈ లెక్కన మనిషి జీవితకాలంలో దాదాపు దశాబ్దకాలం ఫోన్‌లో గడుపుతున్నట్లే. ఆటవిడుపుగానో, అవసరాల కోసమో చిన్నపిల్లలకూ వాటిని అలవాటు చేస్తున్నారు. సమయం, విలువల సంగతి పక్కనబెడితే.. స్మార్ట్‌ఫోన్ ప్రజల ఆరోగ్యం, చదువు, మానసిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. మానవసంబంధాలను దెబ్బతీస్తూ.. ఏకాకితనాన్ని, నేరప్రవృత్తిని పెంచుతున్నది. మానవ వికాసానికి దోహదపడుతున్న సాంకేతిక పరిజ్ఞానం.. అదేస్థాయిలో వారి మనుగడనూ దెబ్బతీస్తున్నదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


సెంటర్ స్ప్రెడ్‌లో..


# మహిళలు మస్త్ ఖుషి

- పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు అవకాశం
- ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూయించి ప్రయాణం
- ఉమ్మడి జిల్లాలో సుమారు 80వేల మందికి ప్రయోజనం


5




నేటి నుంచి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు తీపికబురు అందించింది. శనివారం నుంచి పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు టీఎస్ ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేలా వెసులుబాటు కల్పించారు. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కలిగిన కార్డు చూపించి ప్రయాణించవచ్చు. దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 80వేల మందికి పైగా మహిళలకు లబ్ధి చేకూరనున్నది.

*- మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 8*

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై ఆందోళన వద్దు
- ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి


8




మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

